క్లుప్తంగా

ఆమ్ ఆద్మీ పార్టీని వీడి వైఎస్సార్ సీపీలోకి..



నందమూరులో వరప్రసాద్‌ను వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

కొవ్వూరు: మండలంలోని నందమూరుకు చెందిన రిటైర్డు ఏఎస్సై, ఆమ్ ఆద్మీ పార్టీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ యంగల వరప్రసాద్ ఆదివారం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. నందమూరు గ్రామంలో ఆయన మెడలో వెంకట్రావు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అంతకు ముందు నందమూరులోని అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ఆయన సంక్షేమ పాలనకు ఆకర్షితుడినై వైఎస్సార్ సీపీలో చేరినట్టు ప్రకటించారు.మారిన రామకృష్ణ,బొందల లక్ష్మణరావు,మారిన సూర్యచంద్రం తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన జైభీమ్ యువత



పార్టీ కండువాలు వేసి యువతను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

నిడదవోలు: పట్టణంలోని బసివిరెడ్డిపేటకు చెందిన 20 మంది డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జై భీమ్ యూత్ సభ్యులు ఆదివారం వైఎస్సార్ సీపీలో చేరారు. బసివిరెడ్డిపేటలో జరిగిన కార్యక్రమంలో వారందరికీ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో యువత పాత్ర చాలా కీలకం అన్నారు. పార్టీ విజయానికి కష్టపడి పని చేసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రి చేసుకునేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ చైర్మన్ యలగాడ బాలరాజు, అడపారాజు, ఉర్ల హరికృష్ణ, మేడపాటి రాంబాబురెడ్డి, ఎరుబండి సతీష్ పాల్గొన్నారు.

నల్లజర్లలో చలివేంద్రం ప్రారంభం

నల్లజర్ల: మానవత స్వచ్ఛంద సంస్థ మండల శాఖ ఆధ్వర్యంలో నల్లజర్లలో ఆదివారం మంచినీటి చలివేంద్రం ప్రారంభించారు. అలాగే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న లంకపల్లి దుర్గకు రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సంస్థ జిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ కండెపు వెంకట సూర్యనారాయణ, మండల చైర్మన్ భోగవల్లి వెంకట సుబ్బారావు, మండల శాఖ అధ్యక్షుడు ఐడీపీ అప్పారావు, గుళ్లపూడి వెంకటరత్నం, దావులూరి చిరంజీవి, పాతూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

చీకటి ఒప్పందంతో కూటమి ఏర్పాటు

దేవరపల్లి: చీకటి ఒప్పందంతో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కూటమిగా ఏర్పడ్డాయని కాంగ్రెస్ పార్టీ గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.మార్టిన్ లూథర్ ఆరోపించారు. దేవరపల్లిలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమిని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలు విశ్వశిస్తున్నారని తెలిపారు. తన నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలి వచ్చి విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బహిరంగ సభ రాజమహేంద్రవరంలోని కోటిపల్లి బస్టాండ్‌లో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇప్పటి వరకూ గోపాలపురం నియోజకవర్గంలో 60 గ్రామ పంచాయతీల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించినట్టు లూథర్ చెప్పారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



వాదాలకుంటలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న మానవత సంస్థ సభ్యులు

గోపాలపురం: మండలంలోని వాదాలకుంట గ్రామంలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో నామా కల్యాణి మృతి చెందగా, ఆమె కుమారుడు, కుమార్తె గాయపడ్డారు. ఆ కుటుంబాన్ని మానవత స్వచ్ఛంద సంస్థ మండలశాఖ ఆదివారం ఆ గ్రామం వెళ్లి పరామర్శించింది. అంతే గాకుండా ఆ కుటుంబానికి ఆ సంస్థ తరఫున రూ 12వేలు, దేవరపల్లి పద్మ శ్రీనివాసా గ్యాస్ ఏజెన్సీస్ యజమాని ముళ్లపూడి గంగాధరం రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మానవత సంస్థ సభ్యులు జొన్నలగడ రాంబాబు, వుండవల్లి బోస్ పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తా



గోపాలపురం మండలం సంజీవపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి తానేటి వనిత

- ప్రజలకు అందుబాటులో ఉంటా
- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనిత
- పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

గోపాలపురం: అబద్ధపు హామీలిస్తూ, కూటమి పేరుతో మోసగించేందుకు మీ ముందుకు వచ్చే వారి మాటలను నమ్మవద్దని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, హోం మంత్రి తానేటి వనిత ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పార్టీ శ్రేణులతో కలసి ఆదివారం ఆమె మండలంలోని సంజీవపురం పంచాయతీ పరిధిలోని సంజీవపురం, రేగులగుంట, నందిగూడెం, జగన్నాథపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారన్నారు. మీ కుటుంబంలో మంచి జరిగితేనే ఓటు వేయండని అడిగిన నేత జగనన్నను గెలిపించుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు. తాను గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తానని, అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తానని వనిత హామీ ఇచ్చారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా తనను, రాజమహేంద్రవరం ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో రాష్ట్ర అతిరాస కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కరరావు, ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, వైఎస్సార్ సీపీ మండల శాఖ కన్వీనర్ పోతిరెడ్డి నాగరాజు, మహిళా కన్వీనర్ యండపల్లి కవిత, సర్పంచ్ ఇళ్ల శ్రీరామమూర్తి, నాయకులు వెలగా శ్రీరామమూర్తి, వంగా మురళి, తిర్నాతి వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వనితకు మద్దతుగా కుటుంబ సభ్యుల ప్రచారం



చిన్నాయగూడెంలో వనితకు మద్దతుగా కుటుంబ సభ్యుల ప్రచారం



దేవరపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎంపీపీ కేవీకే దుర్గారావు, పార్టీ శ్రేణులు

దేవరపల్లి: వైఎస్సార్ సీపీ గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర హోం మంత్రి తానేటి వనితకు మద్దతుగా ఆమె కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. మంత్రి వనిత సోదరుడు జొన్నకూటి విజయ్ మోహన్‌కుమార్, వదిన సుహాసిని, బావ కొండవీటి ఆశీర్వాదం యాదవోలులో ఎన్నికల ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తానేటి వనితను, రాజమహేంద్రవరం ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వారంతా ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తు గల కరపత్రాలను అందజేశారు. ప్రచారంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరేటి సూర్యనారాయణ, సర్పంచ్ సున్నం వరప్రసాద్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు అనిశెట్టి శ్రీనివాస్, అనిశెట్టి సర్వారాయుడు, పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు అనిశెట్టి సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. చిన్నాయగూడెంలో ఆ పార్టీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఆచంట అనసూయ, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ గెడా రాంబాబు, సర్పంచ్ డి.జ్యోతిరాణి, ఎంపీటీసీ సభ్యురాలు విప్పర్తి చంద్ర, చవల భాస్కరరావు, ఆచంట సురేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గెడా జగదీష్, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు మేడిబోయిన గంగరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు తాడిమళ్ల మహేంద్రకుమార్, ఎంపీటీసీ సభ్యురాలు మరపట్ల నాగమణి పాల్గొన్నారు. ఇక దేవరపల్లిలో ఎంపీపీ కేవీకే దుర్గారావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పల్లంట్లలో ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, పార్టీ మండల కన్వీనర్ కూచిపూడి సతీష్ ఆధ్వర్యంలో నాయకులు ప్రచారం చేశారు.

మేనిఫెస్టో అంటే పవిత్ర గ్రంథం

- వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోతో అన్ని వర్గాలకూ మేలు
- ఎమ్మెల్యే తలారి వెంకట్రావు



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

కొవ్వూరు: రాజకీయ పార్టీలు ప్రకటించే మేనిఫెస్టోలను బైబిల్, ఖురాన్, భగవద్గీత వంటి పవిత్ర గ్రంథాలుగా భావించాలని సూచించిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మేనిఫెస్టోపై మాట్లాడారు. జగన్ గత ఎన్నికల వేళ 99 హామీలిచ్చి, వాటిని అమలు చేయడమే కాకుండా ఇవ్వని వాటిని కూడా అమలు చేసి చూపించారన్నారు. గతంలో కంటే మెరుగైన విధంగా నవరత్నాల ప్లస్ పేరుతో వివిధ సంక్షేమ పథకాల లబ్ధిని పెంచడం వల్ల పేదలకు మరింత మేలు చేకూరుతుందన్నారు. దశల వారీగా పింఛన్‌ను రూ.3,500కు, అమ్మ ఒడి మొత్తాన్ని రూ.15 వేల నుంచి రూ.17 వేలకు పెంచడం, విద్యా కానుక, గోరుముద్ద వంటి పథకాలను కొనసాగించడం ద్వారా పేద పిల్లల ఉన్నత చదువులకు ఆస్కారం ఏర్పడుతుందన్నారు. పేదలందరికీ ఇళ్లు, ఎస్సీ, ఎస్టీ కాలనీలకు ఉచిత కరెంట్, వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫా వంటి పథకాల కొనసాగింపు సంతోషదాయకమన్నారు. చేనేతలకు ఏడాదికి రూ.24 వేల చొప్పున ఐదేళ్లలో రూ.1.20 లక్షల సాయం అందిస్తారన్నారు. ఆరోగ్యశ్రీ పథకం వ్యయ పరిమితిని రూ.25 లక్షలకు పెంచడం, ఫ్యామిలీ డాక్టర్, విలేజ్ క్లినిక్‌ల ఏర్పాటుతో వైద్య సేవలు గ్రామీణులకు చేరువ అయ్యాయన్నారు. కాపు ,ఈబీసీ నేస్తాల కొనసాగింపు, ఆర్థికం సాయం పెంపు సంతోషదాయకం అని ఎమ్మెల్యే తలారి అన్నారు. తోట రామకృష్ణ తదితరులు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

తండ్రికి మద్దతుగా వరుణ్‌సాయి ప్రచారం



ఉండ్రాజవరంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కుమారుడు వరుణ్ సాయి

ఉండ్రాజవరం: గత ఎన్నికల వేళ ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని వైఎస్సార్ సీపీ నిడదవోలు ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్ నాయుడి తనయుడు వరుణ్ సాయి అన్నారు. ఉండ్రాజవరం గ్రామంలోని నిమ్మతోట, కొత్తపేట, కొబ్బరితోట తదితర ప్రాంతాల్లో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావుతో కలసి ఆయన ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం చేశారు. వారిద్దరూ ఇంటింటికీ వెళ్లి ఈ ఐదేళ్లలో ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచిని వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను, ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్ నాయుడిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

వేలివెన్నులో 'నందిగం' ఆధ్వర్యంలో..

మండలంలోని వేలివెన్ను గ్రామంలో జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య, వైఎస్సార్ సీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు శిరిగిన శివరాధాకృష్ణ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఆ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఓటు వేయాలని ప్రజలను కోరుతూ వారిద్దరూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ మెండే వెంకట్రావు, వైస్ ఎంపీపీ నరహరిశెట్టి సరోజ, కరికాలబత్తుల కార్పొరేషన్ డైరెక్టర్ కరెళ్ల మంగాదేవి శ్రీనివాస్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్ షాజహాన్, దోనేపూడి సుధాకర్, ఎం.అనంతలక్ష్మి, రేవాడి యల్లారావు, పి.రాజేంద్రప్రసాద్, ఎం.సుందరరావు, అద్దేపల్లి విజయ్‌కుమార్, బీఎస్సార్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మేరీమాత ఉత్సవాలు

తాళ్లపూడి: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, దేవుని ఆరాధించాలని మండలంలోని వేగేశ్వరపురం మేరీమాత పుణ్యక్షేత్రం డైరెక్టర్ ఫాదర్ టి.జాన్ అన్నారు. ఈ గ్రామంలోని నిత్య సహాయ గోదావరి మేరీమాత పుణ్యక్షేత్ర మహోత్సవాలు ఆదివారం రెండో రోజు కూడా ఘనంగా కొనసాగాయి. ఫాదర్ టి.జాన్ ఆధ్వర్యంలో పరిశుద్ధ జపమాల, దివ్యబలి పూజ నిర్వహించారు. రెవరెండ్ ఫాదర్ వీసీ జార్జ్ ఆధ్వర్యంలో స్వస్థత ప్రార్థనలు చేశారు. గాయక బృందం మేరీమాత ప్రార్థనా గీతాలు ఆలపించింది. దూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. పలువురు మహిళలు వేళంగిణి మాత వద్ద కొవ్వొత్తులు వెలిగించారు. కానుకలు సమర్పించారు. ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు.

ఫ్యాన్ ప్రభంజనం ఖాయం



చిడిపిలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు, చిత్రంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు రాజీవ్ కృష్ణ తదితరులు



చిడిపి గ్రామంలో ప్రచార రథం ముందు మోటార్ సైకిళ్లతో ర్యాలీగా వెళుతున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు రాజీవ్ కృష్ణ
- గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి ప్రచారం

కొవ్వూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు ప్రభంజనం సృష్టించడం ఖాయమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పరిశీలకుడు ఎస్.రాజీవ్‌కృష్ణ అన్నారు. ఆ పార్టీ కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు ఆదివారం మండలంలోని పశివేదల, నందమూరు, చిడిపి, ఆరికిరేవుల, కుమారదేవం గ్రామాల్లో ప్రచార రథం పై నుంచి ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో పాల్గొన్న రాజీవ్‌కృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రజలకు ఎన్ని మోసపూరిత హామీలిచ్చినప్పటికీ, కొవ్వూరు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధిస్తుందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి వెంకట్రావు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీని ఒంటరిగా ఎదుర్కొనే ధైర్యం లేనందునే చంద్రబాబు మరో రెండు పార్టీలతో కూటమి కట్టారన్నారు. చిడిపిలో హాటకేశర స్వామి, కుమారదేవంలో గండిపోశమ్మ, వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి వెంకట్రావు పూజలు నిర్వహించాక ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. రెట్టించి ఉత్సాహంతో వందలాది యువకులు మోటార్ సైకిళ్లతో ర్యాలీగా ప్రచార రథం ముందు కదిలారు. ప్రచారంలో వైఎస్సార్ సీపీ మండలశాఖ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు బొంత వెంకటలక్ష్మి, పార్టీ మండల గౌరవాధ్యక్షుడు గన్నమని వీర వెంకట్రాజు (రాజు), నాయకులు ఉప్పులూరి సూరిబాబు, ముళ్లపూడి కాశీ విశ్వనాథ్, గారపాటి శ్రీనివాస్, పామెర్ల నగేష్, ఏఎంసీ మాజీ చైర్మన్ బండి పట్టాభి రామారావు, ముదునూరి నాగరాజు, పరిమి సోమరాజు,మారిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జనం మెచ్చిన నాయకుడు జగనన్న

- వైఎస్సార్ సీపీ నిడదవోలు ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్‌నాయుడు
- పట్టణంలోను, నిడదవోలు మండలంలోను విస్తృతంగా ప్రచారం



తాళ్లపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్‌నాయుడు

నిడదవోలు రూరల్: జనం మెచ్చిన నేత జగనన్నను మళ్లీ ఆశీర్వదించి, గెలిపిస్తే సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే వస్తాయని వైఎస్సార్ సీపీ నిడదవోలు ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మండలంలోని శెట్టిపేట, తాళ్లపాలెం, సింగవరం గ్రామాల్లో ఆయన ఆదివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఆయా గ్రామాల ప్రజలు శ్రీనివాస్‌నాయుడికి ఘన స్వాగతం పలికి ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొన్నారు. పార్టీ మండల శాఖ అధ్యక్షుడు అయినీడి పల్లారావు, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, రాష్ట్ర నాయకుడు ముళ్లపూడి శ్రీనివాస్ కుమార్ చౌదరి, జేసీఎస్ మండల కన్వీనర్ వెలగన పోలయ్య, సర్పంచ్ జద్దు శ్రీలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు బయ్యే కృష్ణబాబు, సొసైటీ అధ్యక్షులు గంధం వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

శెట్టిపేటకు చెందిన మూడేళ్ల చిన్నారి చెట్టే దయానా శాంతి 'స్పైనల్ మస్క్యులర్' అనే వ్యాధితో బాధపడుతుండేది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కాపు నేస్తం కార్యక్రమానికి నిడదవోలు విచ్చేసినపుడు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు ఆ చిన్నారి ఆరోగ్య పరిస్థితిని వివరించారు. దీంతో సీఎం జగన్ వెంటనే స్పందించి ఢిల్లీ ఎయిమ్స్ వైద్య బృందంతో మాట్లాడి రూ.16 కోట్లు విలువ చేసే ఇంజక్షన్ పాపకు చేయించారు. దీంతో ఆ చిన్నారి ప్రస్తుతం ఆరోగ్యంగా ఉంది. ఆదివారం శెట్టిపేటలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడిని పాప కుటుంబ సభ్యులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడు ఆపాపను ఎత్తుకుని ముద్దాడారు.



నిడదవోలు బసివిరెడ్డిపేటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్‌నాయుడు

పట్టణంలోని బసివిరెడ్డి పేటలో..

నిడదవోలు: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడు ఆదివారం ఉదయం పట్టణంలోని బసివిరెడ్డిపేటలో ఎన్నికల ప్రచారం చేశారు. వీధి వీధినా ప్రజలు ఆయనకు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతూ అనుసరించారు. యువత కేరింతలు కొట్టగా, మహిళలు ఆయనకు విజయ తిలకం దిద్ది హారతులిచ్చారు. వార్డు ప్రముఖులు, పార్టీ శ్రేణులు వెంట రాగా శ్రీనివాస్‌నాయుడు ప్రతి ఒక్కరినీ పలకరించుకుంటూ ప్రచారం సాగించారు. తామంతా జగన్ వెంట ఉన్నామంటూ మహిళలు పెద్ద సంఖ్యలో శ్రీనివాస్‌నాయుడికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ పట్టణ ప్రజల చిరకాల కోరికైన ఆర్వోబీ నిర్మాణాన్ని రూ.200 కోట్ల వ్యయంతో చేపట్టామన్నారు. ప్రజలంతా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ యలగాడ బాలరాజు, పార్టీ పట్టణ శాఖ కార్యదర్శి గాజుల రంగారావు, కౌన్సిలర్లు కొత్తపల్లి సుప్రియ, పువ్వల రతీదేవి, అహ్మదున్నీసా బేగం, గోపిరెడ్డి శ్రీనివాస్, చిలకల శారదాదేవి, పార్టీ నాయకులు అడపా రాజు, మేడపాటి రాంబాబురెడ్డి, ఎరుబండి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ పోలింగ్ కేంద్రం పరిశీలన


తాళ్లపూడి: ఈవీఎంల వినియోగంపై మాక్ పోలింగ్ ద్వారా గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నామని కొవ్వూరు సబ్ కలెక్టర్, అసెంబ్లీ సెగ్మెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. తాళ్లపూడి సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఆదివారం ఆయన పరిశీలించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇక్కడి 22వ నంబర్ పోలింగ్ కేంద్రాన్ని మోడల్ పోలింగ్ కేంద్రంగా తయారు చేసిన తీరుకు ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట సెక్టార్ అధికారి సీహెచ్ నెహ్రూజీ, పోలింగ్ స్టేషన్ సూపర్ వైజర్ అమ్మిరాజు, డిప్యూ టీ తహసీల్దార్ భారతి, అంజిబాబు పాల్గొన్నారు.

ఐదు రోజుల పాటు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఉండ్రాజవరం: మోర్త-చిలకపాడు విద్యుత్తు ఫీడర్‌లో ఆర్‌డీఎస్ఎస్ పనులు జరుగుతున్నందున సోమవారం నుంచి శుక్రవారం వరకూ ఐదు రోజుల పాటు ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ చిలకపాడు గ్రామంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో నిడదవోలు ఈఈ బి.వీరభద్రరావు ఆదివారం తెలిపారు. కావున గృహ, వాణిజ్య, వ్యవసాయ విద్యుత్తు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా మేనిఫెస్టో

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వనిత

గోపాలపురం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చెప్పారంటే చేస్తారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత అన్నారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. గోపాలపురంలోని పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మేనిఫెస్టోపై మాట్లాడారు. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే కొన్ని పథకాలకు నిధులను పెంచి, అన్ని వర్గాలకూ ఆమోదయోగ్యమైన మేనిఫెస్టోను ముఖ్యమంత్రి విడుదల చేశారన్నారు. పేదరికాన్ని దూరం చేయాలన్నదే జగన్ ఉద్దేశమన్నారు.

సూపర్ సిక్స్ పథకాలు ప్రజలు నమ్మడం లేదు

సూపర్ సిక్స్ పథకాలంటూ చంద్రబాబు ఇస్తున్న బూటకపు హామీలను ప్రజలను నమ్మడం లేదని మంత్రి వనిత అన్నారు. అమలు కాని హామీలు ఇవ్వడం చంద్రబాబుకు అలవాటుగా మారిందన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మరలా జగనన్నను ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర అతిరాస కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ళ భాస్కరరావు, ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, పార్టీ మండల కన్వీనర్ పోతిరెడ్డి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రాగి వైరు చోరీపై కేసు నమోదు

నిడదవోలు రూరల్: మండలంలోని కోరుమామిడి గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం చేసి, అందులోని రాగి వైరును చోరీ చేసిన ఘటనపై కేసు నమోదు చేసినట్టు సమిశ్రగూడెం ఎస్సై రమేష్ ఆదివారం తెలిపారు. కోరుమామిడికి చెందిన రైతు వింతా గంగాధర్‌రెడ్డి పొలం వద్ద గల ట్రాన్స్‌ఫార్మర్‌ను ఈనెల 26వ తేదీ రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసి రూ.6 వేల విలువ చేసే రాగి వైరు చోరీకి పాల్పడ్డారు. దీనిపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

జగనన్నతోనే ముస్లింల అభివృద్ధి



ముస్లింలతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ

నిడదవోలు: ముస్లింల అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. ముస్లిం మైనారిటీలతో ఆత్మీయ సమావేశాన్ని ఆదివారం రాత్రి పట్టణంలోని షాదీఖానాలో నిర్వహించారు. నిడదవోలు రజా ఏ ముస్తఫా వెల్ఫేర్ అసోసియేషన్ సమక్షంలో ముస్లింలు ఈ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ మాట్లాడుతూ ముస్లింల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో మరెవరికీ సాధ్యం కాని విధంగా కృషి చేశారన్నారు. హజ్ యాత్రకు ఆర్థిక సాయంతో పాటు ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజన్‌లకు రూ.5 వేల చొప్పున గౌరవ వేతనాన్ని మంజూరు చేసింది జగన్ ప్రభుత్వమే అన్నారు. జిల్లా మైనారిటీ చైర్మన్ షేక్ వజీరుద్దీన్ మాట్లాడుతూ టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ముస్లింల ద్రోహి అని విమర్శించారు. ముస్లింల అభ్యున్నతికి ఏమీ చేయలేని చంద్రబాబు ఇప్పుడు వారి నాలుగు శాతం రిజర్వేషన్లను ఎత్తివేసే కుట్రకు పాల్పడుతున్నారన్నారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకుడు, పట్టణ జేసీఎస్ కన్వీనర్ ఎస్‌కే చాన్‌బాషా, సున్నీ జామియా మసీద్ కార్యదర్శి సయ్యద్ రోషన్, షరీఫ్, అక్రమ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.